ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -78 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 30 జూన్ 2025

# పనితీరు బాగోకపోతే చర్యలు తప్పవు..!

## నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

- ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం
- మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా.. బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- తప్పులు పునరావృతం కావొద్దని, 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు





ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

# పూరీ రథయాత్రలో అపశ్రుతి...

## తొక్కిసలాటలో ముగ్గురి మృతి

- గుండిచా ఆలయం వద్ద జరిగిన దుర్ఘటనలో ముగ్గురు భక్తుల మృతి
- మృతుల్లో ఇద్దరు మహిళలు, మృతులంతా ఖుర్దా జిల్లా వాసులు





**పూరీ జూన్29 రిపబ్లిక్ న్యూస్:** ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో యాత్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. మిగతాది 2లో...

# నేడు క్వాంటం వ్యాలీపై వర్క్ షాప్



**ఈ వర్క్ షాప్ లో పాల్గొనేందుకు వచ్చిన ఐటీ ప్రముఖులు**

**తన నివాసంలో డిన్నర్ ఇచ్చిన సీఎం చంద్రబాబు**

**అమరావతి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

అంతర్జాతీయ ఐటీ, బహుళజాతి కంపెనీల ప్రతినిధులకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విందు ఇచ్చారు. అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై సోమవారం జరగనున్న నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన దిగ్గజ ఐటీ సంస్థల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు తన నివాసంలో డిన్నర్ ఏర్పాటు చేశారు. మిగతాది 2లో...

# తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్న ఢిల్లీ కాంగ్రెస్

## నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఆఫీసు ప్రారంభం:అమిత్‌షా

- రాష్ట్రంలో బీజేపీ సర్కారు వస్తేనే అవినీతి అంతం
- ప్రధాని మోదీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు
- పసుపు బోర్డును నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేశారు
- భవిష్యత్తులో ప్రపంచమంతా పసుపు ఎగుమతి
- నక్సలైట్లు ఆయుధాలు వీడేదాకా చర్చలుండవు
- పోలీసులను చంపినప్పుడు ఎవరూ మాట్లాడలేదేం?
- తెలంగాణను నక్సలైట్ల అడ్డాగా మార్చొద్దు: అమిత్‌షా
- నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఆఫీసు ప్రారంభం
- డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి
- షాను కలిసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం
- ఢిల్లీలో అత్యవసర పని ఉందంటూ వెళ్లిపోయిన షా



నిజామాబాద్, **జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణలో బీఆర్ఎస్ పాలన పోయిందిగానీ.. అవినీతి మాత్రం పోలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అవినీతిని సహించకుండా ఆ పార్టీని గద్దె దింపితే.. ఆ స్థానంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా అవినీతి పాలననే కొనసాగిస్తోందని ఆరోపించారు. మిగతాది 2లో...

# తాడిపత్రిలో మళ్లీ హై టెన్షన్..



**కేతిరెడ్డిని అడ్డుకున్న జేసీ వర్గం..**

**భారీగా మోహరించిన బలగాలు**

**తన నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వేద్దారెడ్డి అడ్డుకునేందుకు యత్నించిన జేసీ , టీడీపీ శ్రేణులు**

**ఇరువర్గాల నేతల ఇళ్ల వద్ద భారీగా పోలీసులు**

తాడిపత్రి **జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ వేడి మరోసారి రాజుకుంది. వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రాకను నిరసిస్తూ మిగతాది 2లో...

# మెడికోలకు స్టైపెండ్ 15% పెంపు

రాష్ట్రంలో ప్రభు త్వ హాస్పిటళ్లలో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. మెడికోలకు భారీ గా స్టైపెండ్ పెంచింది. ఒకేసారి 15శాతం పెంచు తూ ఆదివారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

హైదరాబాద్: **జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

మెడికల్, డెంటల్ విద్యార్థులతో పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాన్ని సైతం ప్రభు త్వం పెంచింది. ఈ పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ.29,792, పిజి డాక్టర్లకు ప్రథమ సంవత్సరంలో రూ.67,032, ద్వితీయ సంవత్సరంలో రూ.70,757, ఫైనల్ ఇయర్‌లో రూ.74,782 చొప్పున స్టైపెండ్ అందనుంది. సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లకు ప్రథమ సంవత్సరంలో రూ.1,06, 461, రెండో ఏడాదిలో రూ.1,11,785, మూడో ఏడాదిలో రూ.1,17,103 చొప్పున స్టైపెండ్ అందనుంది. మిగతాది 2లో...



# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...



## ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ: జగన్

- ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్
- ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ
- "అమాత్యా మేలుకో, పప్పూ నిద్ర వదులు" అంటూ ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. మిగతాది 2లో...

# పనితీరు బాగోకపోతే చర్యలు తప్పవు..!

**అమరావతి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. “2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరాయి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి” అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. “పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి” అని సూచించారు.



ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. “ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా” అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. “ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం” అని ఆయన పిలుపునిచ్చారు.

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. “2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి” అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. “64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. విధానాలు ఎంత బాగున్నా, వాటి అమలులో లోపాలుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధ్యతగా పనిచేయాలి. 2029లో గెలుపే నా ప్రణాళిక. అందుకోసం కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్‌గా పనిచేయాలి” అని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదులు, రౌడీలతో రాష్ట్రానికి ప్రమాదమని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...

(మొదటి పేజీ తరువాయి)

ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన “అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# తాడిపత్రిలో మళ్లీ హై టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగడంతో, పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా కేతిరెడ్డిని తాడిపత్రి నుంచి అనంతపురం తరలించారు.

ఈ ఉదయం కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన నివాసానికి వచ్చారు. విషయం తెలిసిన వెంటనే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి.. కేతిరెడ్డిని పట్టణంలోకి రానివ్వకుండా అడ్డుకునేందుకు ఆయన ఇంటి వైపు బయలుదేరారు. అదే సమయంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు కేతిరెడ్డి ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో కేతిరెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి ఇళ్ల వద్ద వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందని గ్రహించిన పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. కేతిరెడ్డి ఇంటి వైపు వెళ్తున్న టీడీపీ శ్రేణులను అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేతిరెడ్డి పెద్దారెడ్డిని తమ వాహనంలో ఎక్కించుకుని అనంతపురానికి తరలించారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలకారణమని తెలుస్తోంది. తాను ఎన్నికల్లో గెలిచినా, ఓడిపోయినా తాడిపత్రిలో ఫ్యాక్షనిజాన్ని కొనసాగిస్తానని ఆయన వ్యాఖ్యానించారు. అప్పటి నుంచి ఆయనను తాడిపత్రిలో అడుగుపెట్టనివ్వబోమని టీడీపీ నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు ఆయన రాకను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు.

# తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్న ఢిల్లీ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, ధరణి వంటి వాటిని కుటుంబ ఏటీఎంగా మార్చుకున్నారని, పదేళ్లపాటు అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఢిల్లీ కాంగ్రెస్.. తెలంగాణను తమ ఏటీఎంగా మార్చుకుందన్నారు. రాష్ట్రంలో అవినీతి అంతం కావాలంటే బీజేపీ సర్కారు రావాలన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. ఆ తర్వాత బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన కిసాన్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన అర్వింద్ పసుపు బోర్డు కోసం హామీ ఇచ్చారని, ఆ హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. మోదీ ఏదైనా చెప్పారంటే చేసి చూపిస్తారని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో.. నిజామాబాద్ రైతుల 40 ఏళ్ల పోరాటం ఫలించిందని, వారి కల నెరవేరిందని పేర్కొన్నారు. ఇకపై ఇక్కడి రైతులు పండించే పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందన్నారు. ఇందుకోసం మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్ వ్యవస్థలను ఏర్పాటు చేసి పసుపును ఎగుమతి చేస్తామన్నారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, వియత్నాంతోపాటు ఇతర దేశాలకూ పసుపు ఎగుమతి అవుతోందని తెలిపారు. భారత్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా యూరప్ దేశాలకు ఎక్కువగా ఈ ఎగుమతి కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.

పసుపు పంటకు ఇందూరు రాజధాని లాంటిదని అమిత్‌షా అన్నారు. 2030వ సంవత్సరం వరకు బిలియన్ డాలర్ల విలువైన పసుపును ఎగుమతి చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ ఇస్తామని, ఇక్కడి పసుపు పంటకు జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా మోదీ సర్కారు పనిచేస్తోందని, దాంతోపాటు పరిశ్రమలను తీసుకొచ్చేందుకూ కృషి చేస్తోందన్నారు. రైతు ల కోసం రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని ఆయన వివరించారు.

నక్సలైట్లు తక్షణమే హింసను వీడి లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. ఆదివాసీలు, ఇతర వర్గాలపై నక్సల్స్ హత్యాకాండకు పాల్పడుతున్నారని, ఆయుధాలు వదిలేసేంత వరకూ వారితో చర్చలు ఉండబోవని స్పష్టం చేశారు. లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని వెల్లడించారు. 2026 మార్చిలోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రకటించారు. నక్సలైట్లకు మద్దతుగా మాట్లాడేవారు బా ధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకోవాలని హితవు పలికారు. గిరిజన బిడ్డలను, పోలీసులను చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదని, కానీ.. ఇప్పుడు చర్చల కోసం చాలా మంది పిలుపునిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రే వంత్‌రెడ్డి తెలంగాణను నక్సలై ట్ల అడ్డాగా మార్చవద్దని సూచించారు. ‘ఆపరేషన్ సిందూర్’ తో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పామని అమిత్‌షా తెలిపారు. అయితే పాకిస్థాన్ మాట.. రాహుల్‌గాంధీ నోట వినిపిస్తోందని విమర్శించారు.

తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని అమిత్‌షా అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే.. అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఆదివాసీలు, మహిళలు, దళితులు, ఈబీసీలు, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా ఉందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాగా, రైతును రారాజును చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పసుపు బోర్డు సాధించుకున్న ఇందూరు రైతులను హీరోలుగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఇందూరు రైతుల పోరాట ఫలితంగానే పసుపు బోర్డు ఏర్పాటయిందన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్‌రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేశ్ కులాచారి తదితరులు పాల్గొన్నారు

# పూరీ రథయాత్రలో అపశ్రుతి..

(మొదటి పేజీ తరువాయి)

జగన్నాథ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్రలో భాగంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలతో కూడిన మూడు పవిత్ర రథాలు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని గుండిచా ఆలయానికి చేరుకున్నాయి. ఈరోజు తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో రథాలు గుండిచా ఆలయం వద్దకు రాగానే, స్వామివార్ల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. రథాలు సమీపించే కొద్దీ ఒక్కసారిగా జనసందోహం పెరిగిపోయింది. ఈ క్రమంలో కొందరు భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగింది.

ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ప్రభాతి దాస్, బసంతి సాహు, ప్రేమకాంత్ మహంతిగా గుర్తించారు. వీరంతా పూరీ రథయాత్ర కోసం ఖుర్దా జిల్లా నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన ప్రదేశంలో గుంపును నియంత్రించడానికి పోలీసులు సరైన ఏర్పాట్లు చేయలేదని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇక, రథయాత్ర ఆలస్యం కావడంపై రాజకీయ వివాదం రాజుకుంది. బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ పరిస్థితిని దారుణమైన గందరగోళంగా అభివర్ణించారు. “మనం చేయగలిగింది ప్రార్థించడం మాత్రమే. ఈ ఏడాది ఈ దివ్యమైన ఉత్సవానికి నీలినీడలు అలుముకునేలా చేసిన ఈ గందరగోళానికి బాధ్యులైన వారందరినీ మహాప్రభు జగన్నాథుడు క్షమించాలి” అని ఆయన అన్నారు. నవీన్ పట్నాయక్ వ్యాఖ్యలపై ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పరోక్షంగా స్పందించారు. బీజేడీ అనవసరంగా రాజకీయ ప్రకటనలు చేస్తోందని విమర్శించారు. “గతంలో బీజేడీ ప్రభుత్వం తప్పులు చేసి జగన్నాథుడిని అవమానించింది. 1977 నుంచి రథాలు ఎప్పుడూ రెండో రోజే గుండిచా ఆలయానికి చేరుకునేవి” అని ఆయన తెలిపారు. సంప్రదాయం ప్రకారం జగన్నాథ, బలభద్ర, సుభద్రల విగ్రహాలతో కూడిన రథాలను గుండిచా ఆలయానికి తీసుకువస్తారు. అక్కడ దేవతలు వారం రోజుల పాటు బస చేసి, ఆ తర్వాత తిరిగి జగన్నాథ ఆలయానికి చేరుకుంటారు. అయితే, ఈసారి యాత్ర ఆలస్యం కావడం, తొక్కిసలాట జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసింది.

# మెడికోలకు స్టైపెండ్ 15% పెంపు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, సీనియర్ రెసిడెంట్లకు డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.92,575 నుంచి రూ.1,06,461 పెంచుతున్నట్టు ప్రభుత్వం జిఒ లో పేర్కొంది. మెడికోలకు పెరిగిన స్టైఫండ్‌తో దక్షి ణ భారతదేశంలోనే అత్యధిక స్టైఫండ్స్ చెల్లిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

రాష్ట్రంలో మెడికోలకు పెంచిన స్టైపెండ్‌ను ఇకపై ప్రతి నెలా 10వ తేదీన చెల్లించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంవత్సరానికి సరిపడా స్టైఫండ్స్ చెల్లించేందుకు అవసరమైన బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పెండింగ్ స్టైఫండ్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం జూడాల ఖాతాల్లో స్టైఫండ్ డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బంది ఉద్యోగ కాలాన్ని మరో ఏడాది పాటు పెంచుతూ ఆర్థిక శాఖ జిఒ విడుదల చేసింది. దీంతో వీరికి రెగ్యులర్ వేతనాలు చెల్లించేందుకు మార్గం సుగమం అయింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఫాకల్టీ సమస్యకు చెక్ పెడుతూ పలు చర్యలను ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటికే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయగా, సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను సైతం త్వరలోనే భర్తీ చేయనున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డిఎంఇ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇందుకోసం ప్రభుత్వం ప్యానెల్ ఇయర్ రిలాగ్జేషన్ సైతం ఇచ్చినట్టు మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 308 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలతో అన్ని మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్ఒడిల సమస్య తీరనున్నది. అర్హత కలిగిన 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది. ఈ ప్రమోషన్లతో రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, టీచింగ్ హాస్పిటళ్లకు రెగ్యులర్ సూపరింటెండెంట్లు రానున్నారు. రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు క్వాంటం వ్యాలీపై వర్క్ షాప్

(మొదటి పేజీ తరువాయి)

ఆయా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన విందుకు హాజరైన ప్రముఖుల్లో టీసీఎస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ వి. రాజన్న, మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, వార్నర్ బ్రదర్స్ ఇండియా ఇన్నోవేషన్ సెంటర్ హెడ్ మనీష్ వర్మ, భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జె.బి.వి. రెడ్డి, రెడ్డీ ల్యాబ్స్ ఫణి మిత్ర, అస్ట్రా జెన్గా ఎండీ ప్రవీణ్ రావు, ఐబీఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్, కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు అమెజాన్, హెచ్‌సీఎల్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్, తిరుపతి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ డిన్నర్ కు హాజరైన వారంతా సోమవారం విజయవాడలో జరగనున్న నేషనల్ క్వాంటం వర్క్ షాపులో పాల్గొననున్నారు.

# ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో భద్రాద్రి గిరిజనంపై ప్రధాని ప్రశంసలు



ఖమ్మం : ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా గిరిజన మహిళలు శ్రమ గురించి ప్రస్తావించడంతో వారి ఘనత జాతీయ స్థా యిలో మార్మోగినట్లయింది. భద్రాచలం పట్టణంలో శ్రీరామ జాయిం ట్ లయబిలిటీ గ్రూపు, శ్రీలక్ష్మీగణపతి జాయింట్ లయబిలిటీ గ్రూ ప్, దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లు తయారుచేసే మిల్లెట్ బిస్కెట్ల ఘనత గురించి మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. “నా ప్రియమైన దేశప్రజలారా..మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉంది.. మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారు%ొ%తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు. ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారు. వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారు. నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు నుండి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా ‘భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్’ పేరుతో వెళు తున్నాయి. భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారు. మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారు. వారు గిరి శానిటరీ ప్యాడ్లు తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారు. అది కూడా చాలా సరసమైన ధరకు’ అంటూ భద్రాద్రి మహిళల ఘనతను ప్రశంసిస్తూ ఆయా మహిళలకు అభినందనలు తెలిపారు. భద్రాద్రి గిరిజన మహిళలు మిల్లెట్ బిస్కెట్లనే కాకుండా సూక్ష్మ, చిన్న =తరహా పరిశ్రమల ద్వారా తయారుచేసే వివిధ రకాల సబ్బులు షాంపూలు, కరక్కాయ పౌడర్ తేనె, న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు గిరిజనులకు సంబంధించిన ప్రొడక్ట్స్ కూడా తయారు చేస్తున్నారు. వీటిని బహుళ ప్రాచుర్యంలోకి తేవడానికి ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, హైదరాబాద్‌లోని గవర్నర్ రాజ్‌భవన్‌లో కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు,ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు , ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కోసం ఐటిడిఎ భద్రాచలం నుండి మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు ఢిల్లీకి పంపించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ గ్రూప్‌నకు చెందిన మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలను ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# దేవదాయ శాఖ అధికారుల ఇష్టారాజ్యం?

## దేవాదాయ శాఖ ఆదాయానికి గండి

### ఆ గ్రామంలో సపరేటుగా పెత్తందారుల ఆలయ భూముల కౌలు వేలాలు



- పెత్తందారులతో చేతులు కలిపి
- ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా కౌలు వేలాల నిర్వహణ
- ఆ గ్రామంలో ప్రతి యేటా గ్రామ పెత్తందారులే వేలాలు నిర్వహించి పర్సంటేజ్ మాత్రమే చెల్లించేవారు ?
- ఈ సారైనా అక్కడ కౌలు వేలాలు అధికారికంగా జరిగేనా?
- మాకేం సంబంధంలేదన్నట్టుగా దేవదాయ శాఖ అధికారులు తీరు

**బండి ఆత్మకూరు,జూన్ 29,( రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని ఒక గ్రామంలో ఆలయ భూముల కౌలు వేలాల్లో దేవాదాయ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు దేవాదాయ శాఖ ఆదాయానికి గండి కొడుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు గ్రామ పెత్తం దారులతో చేతులు కలిపి ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే ఆలయ భూముల కౌలు వేలాల్లో వారు అవలంబిస్తున్న తీరే ఇందుకు నిదర్శనం.దేవదాయ శాఖ అధికారులు దేవాదాయ, ధర్మాదాయ 30/80 నిబంధనలకు లోబడి ఆలయ భూముల వేలాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ మండలంలోని ఒక గ్రామంలో ఇందుకు భిన్నంగా కౌలు వేలాలు నిర్వహిస్తున్నారు.కంచె చేనుమేసే చందన దేవాదాయ శాఖ అధికారులు నిబంధనలు తుంగలో తొక్కి మండలంలోని ఒక గ్రామంలో పెత్తం దారులతో చేతులు కలిపి అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. ప్రతియేటా ఆ గ్రామంలో గ్రామ పెత్తందారులు అధికారికంగా దేవాదాయ అధికారుల సమక్షంలో కాకుండ ప్రైవేట్ గా ఆలయ భూముల కౌలు వేలాలు నిర్వహించి వచ్చిన మొత్తంలో నుంచి దేవాదాయ శాఖ అధికారులకు పర్సంటేజీ ప్రకారం చెల్లిస్తారని ప్రచారం సాగుతోంది. అయితే దేవదాయ శాఖ అధికారులు మాత్రం ఆ గ్రామం తప్ప మిగిలిన అన్ని గ్రామాల్లో దేవాదాయ, ధర్మాదాయ నిబంధనలకు లోబడి బహిరంగ కౌలు వేలాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు బాహాటంగా చెబుతారు. ఇందులో భాగంగా రైతులు బహిరంగ కౌలు వేలం పాటల్లో ఆ భూములను తక్కువ ధరకు దక్కించుకుంటే గత ఏడాది వచ్చిన ధర కంటే ప్రస్తుత ఏడాది కౌలు ధర తగ్గిందని ఆ వేలాలను రద్దుచేసి మళ్లీ వేలాలు నిర్వహిస్తారు. వేలాలు రద్దు చేసి మళ్లీ వేలం నిర్వహించిన ఘటనలు మండలంలో చాలాసార్లు జరిగాయి. కానీ మిగిలిన గ్రామాల్లో ఇంత నిక్కచ్చిగా నిబంధనలు పాటిస్తున్న దేవదాయ శాఖ అధికారులు ఆ గ్రామంలో మాత్రం నిబంధనలు ఎందుకు పాటించడం లేదు.అక్కడ సపరేటుగా ఎందుకు వేలాలు నిర్వహిస్తున్నారు.ఒకవేళ నిబంధనలు పాటిస్తే అక్కడ కూడ దేవాదాయ శాఖ అధికారులే బహిరంగ వేలం పాటలు నిర్వహించాలి కదా? అలా కాకుండ దేవాదాయ శాఖ అధికారులు మొక్కుబడిగా మాత్రమే వేలంపాటలు నిర్వహించి ఫోటోలు తీసుకుని తిరిగి వెళ్ళిపోతారు. ఆ తర్వాత గ్రామంలోనీ పెద్దలు వేలంపాటలు నిర్వహించి వచ్చిన మొత్తంలో కొంత మాత్రమే పర్సంటేజీ ప్రకారం దేవాదాయశాఖ అధికారులకు చెల్లించి వేలం పాటలు ముగిస్తారు. ఈ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పద్ధతి కొనసాగుతోంది. అయినప్పటికీ దేవదాయ శాఖ అధికారులు మాకేం సంబంధం లేదన్నట్లుగా అదేమీ పట్టించుకోకుండా వారు ఇచ్చిన పర్సెంటేజ్ తోనే సరిపెడుతు దేవాదాయ శాఖ ఆదాయానికి గండి కొడుతున్నారు.దీని పై దేవాదాయ శాఖ అధికారుల మౌనం వెనుక అంతర్యం ఉందని మండల వ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఈ సారైనా ఆ గ్రామంలో దేవాదాయ శాఖ అధికారులు వేలం పాటలు నిర్వహిస్తారా? లేక మళ్లీ ఆ గ్రామ పెత్తందారులతో చేతులు కలిపి వారు వేలం పాటలు నిర్వహించిన తర్వాత వారు ఇచ్చే పర్సెంటేజ్ తో సరి పెడతారా? అనీ యావత్ మండల ప్రజానికం వేచి చూస్తున్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## పదవి విరమణ పొందిన ఎస్ఐకి ఘన సన్మానం





**బనగానపల్లె జూన్ 29 (రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై గా పనిచేస్తూ ఆదివారం పదవి విరమణ పొందిన వెంకటసుబ్బయ్య, అతని సతీమణి కి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆనంతరం అయనను ఇంటికి సాగనంపుతూ సాదరంగా వీడ్కోలు పలికారు. బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బనగానపల్లె పోలీస్ స్టేషన్లో లో పోలీస్ శాఖకు వారు చేసిన సేవలను వారు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, సీఐ వెంకటరామిరెడ్డి,ఎస్సైలు రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 3 న జరిగే బహుజనుల ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండి

### రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( ఆర్ ఇ ఎఫ్ )



**అనంతపురం జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ ),రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్ ) ఆధ్వర్యంలో ఆగస్టు 3న బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం. చేయాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పిస్తూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి. అత్యున్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను రద్దు చేయడం జరిగింది . వాటిని వెంటనే అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేటికరణను ఆపాలి.విద్య, వైద్యమును జాతీయం చేయాలన్నారు. కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుచున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనార్టీలకు రిజర్వేషన్లను పెంచాలి. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పిఎస్ జాతీయ నాయకులు విటల్ గౌడ్, అర్ ఈ ఎఫ్ జాతీయ కన్వీనర్ జి నాగభూషణం, ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు జి శ్రీనివాసులు,జి లక్ష్మీనారాయణ, బి నారాయణప్ప, డాక్టర్ జి సతీష్ కుమార్, జి రామాంజనేయులు, తలారి శివయ్య, డి వరదరాజులు, ఆర్ ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు, కే శ్రీనివాసులు, వేణుగోపాల్, వి రామకృష్ణ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన దూదేకుల మరియు ముస్లిం మైనారిటీ

# విద్యార్థుల ప్రతిభ పురస్కారాల పంపిణీ కార్యక్రమం

### 105 మందికి 2000 రూపాయలు నగదు పురస్కారం సర్టిఫికెట్ అమౌంటు పంపిణీ..







**నంద్యాల.. జూన్..29 (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్య అతిథులుగా హాజరైన భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ ఎండి ఫయాజ్, ఏవి సుబ్బారెడ్డి, ఐ ఆర్ ఎస్ విజేత సమీర్ రాజా, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్, చమన్ ముద్దుబిడ్డ డాక్టర్ ఉమర్, డాక్టర్ బాబన్, పర్ల దస్తగిరి స్థానిక రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు దూదేకుల సంఘం నంద్యాల పట్టణ కమిటీ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దూదేకుల మరియు ముస్లిం మైనారిటీ 2025 పదో తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కార బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని దూదేకుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి పట్టణ అధ్యక్షుడు, కంకర శేక్షావల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ కోశాధికారి సోమశేఖర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పి బాబన్, ఆంధ్రప్రదేశ్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీరు మహమ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ కబీర్ భాష, మహిళా సంఘం రాష్ట్ర డా.మస్తానమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబా, యూత్ రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ గారు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కరముల వలి, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కాసిం, కడప జిల్లా అధ్యక్షుడు బాషా, రిటైర్డ్ ఎమ్మార్వో శిక్షావలి, కౌన్సిలర్ జై నాభి మహిళా నాయకురాలు సోక్రబి వసుమతి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో తొలి విజయం అలాగే భవిష్యత్తు విజయానికి తొలిమెట్టు లాంటిదని ఇక్కడి నుండి మా అభివృద్ధికి మన భవిష్యత్తుకి మనమే ఉత్తమ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు దూదేకుల జాతిలోనే మొట్టమొదట %×=ా% సాధించి బెంగళూరులో ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న సమీర్ రాజా మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం గా చదువుకొని తల్లిదండ్రుల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దూదేకుల వారికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మంత్రివర్యుల సహకారంతో ఖచ్చితంగా నిర్మిస్తామన్నారు.

ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దూదేకుల సంఘం వారు దూదేకుల విద్యార్థులకు మాత్రమే కాకుండా ముస్లిం మైనార్టీలకు కూడా నగదు ప్రతిభా పురస్కారాలు అందజేయడం చాలా సంతోషకరమైన విషయం అని సమాజ సేవలో కూడా దూదేకుల వారు తమవంతుగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు

భూమా బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ మా కుటుంబానికి దూదేకుల వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి అభివృద్ధికి వారికి కావాల్సిన ప్రతి ఒక్క విషయానికి అవసరమైతే వారితో పాటు కలిసి స్థానిక మంత్రి దగ్గరికి విద్యాశాఖ మంత్రి లోకేష్ దగ్గరికి వచ్చి సమస్యల సాధనకు సహకరిస్తామని తెలియజేశారు.

డాక్టర్ బాబన్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దూదేకుల విద్యార్థులకు పాటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధరసల్లో చదువుతున్న ప్రతిభావంతులైన ముస్లిం మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు





దాదాపు 105 మందికి నగదు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గబ్బర్ దస్తగిరి,పొగాకు సేక్ష, వెస్ట్ అండ్ టైలర్ దస్తగిరి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మొహమ్మద్ మిద్దె ఉసేని, బిస్మిల్లా బోర్వెల్స్ మా బూసేని, ఎర్రగుంట్ల పుల్లయ్య గోస్పాడు హుసేని డిజిటల్ దస్తగిరి, దహిత ఉసేని ఎల్ఐసి భాష, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్

## 67 మోటార్ సైకిళ్లు, 50 లీటర్ల నాటు సారాయి,36 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం





**నంద్యాల క్రైం, జూన్ 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ డిఎస్పీ ల సూచనలతో ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో సిద్దాపురం గ్రామంలో, నందికొట్కూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు టౌన్ లోని మారుతి నగర్ లో, శిరివెళ్ళ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల గ్రామంలో, అవుకు సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కొండమనాయుని పల్లె గ్రామంలో, పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో పెసరవాయి గ్రామంలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నేటి తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో సరైన ధ్రువపత్రాలు లేని 40 మోటార్ సైకిల్స్ ని, 21 క్వార్టర్ బాటిల్స్ ని స్వాధీనం చేయడం జరిగింది. ఎర్రగుంట్ల గ్రామంలో సిరివెళ్ల ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటర్ సైకిల్స్ ని స్వాధీనం చేయడం జరిగింది. కొండమనాయునిపల్లి గ్రామంలో అవుకు సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి కార్డెన్ సెర్చ్ లో భాగంగా 50 లీటర్ల నాటు సారాయిని, సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటర్ సైకిల్స్ స్వాధీనం. పెసరవాయి గ్రామంలో పాణ్యం ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లు, 15 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం %A%. శ్రీనివాసులపై కేసు నమోదు. రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. "నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన దాసరి నాగరాజు కనగానపల్లి





**అనంతపురం ప్రతినిధి, రాప్తాడు జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )** రాప్తాడులో ఎంపీడీఓ కార్యాలయం ముందు డా. బి. ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. రాప్తాడు లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి దాసరి నాగరాజు హాజరయ్యి డా. సిగిలిరేవు రామాంజనేయులు, ముత్యాలు, ఉప్పరపల్లి చందు, సాకే రామమోహన్ లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని, అయన చూపిన మార్గంలో మనమందరం నడవాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలు ప్రతి పల్లెలో ఏర్పాటు చేయడం వలన ఆయన ఈ దేశానికి అందించిన సేవలు, జ్ఞానం, త్యాగం సమాజం ముంగిట నిలిపినవాళ్ళమవుతామని తెలిపారు. ఆయన విగ్రహాలు ఇలా ఊరి నడిబొడ్డున నిలపాలని పిలుపునిచ్చారు. మనం అంబేద్కర్ ను ఇంకా ఒక్క దళితులకే పరిమితం చేయడంలో ఉన్నామంటే ఆయన ఈ దేశానికి అందించిన సేవలు మనం అర్థం చేసుకోలేదని ఆయనన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని, తన కుటుంబ జీవితాన్ని వదిలి ఈ దేశ ప్రజలే తన కుటుంబంగా భావించి తన జీవితాన్ని మొత్తం త్యాగం చేశారని, ఆ త్యాగం ఈ దేశం కోసమేనని తెలిపారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మా ఆశయమని భవిష్యత్ లో ప్రతి ఊరిలో ఆయన విగ్రహాలు వెలిసేలా ముందుకు కొనసాగుతామని.తద్వారా ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లి సమాజ చైతన్య దిశగా అడుగులు వేస్తామన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరిగిందన్నారు. మహిళలకు చదువుకునే అవకాశంతో పాటు అన్ని రంగాల్లో రాణించే విధంగా రాజ్యాంగాన్ని అందించాడని పేర్కొన్నారు. యువత ప్రధానంగా భారత రాజ్యాంగానికి అనుకూలంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రయోజకులుగా మారాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలను మరింత నిబద్ధతతో అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయని, పార్టీలు పేద, బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో బాబాసాహెబ్ సిద్ధాంతాలను, ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాలి. అంబేద్కర్ ముందు చూపు, దార్శనిక భావాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు మారాలి. అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ విలువలు కాపాడుతూ పాలన సాగితేనే పౌరహక్కులు రక్షించబడతాయన్నారు. ప్రశ్నించే స్వేచ్ఛ ఉన్నప్పుడే ఆర్థిక, సాంఘిక, సామాజిక, రాజకీయ సమానత్వం ఏర్పడి అంబేద్కర్ ఆశయాలు, ఆశలు నెరవేరుతాయని అదే పాలకులు, పాలితులు ఆ మహనీయుడికి ఇచ్చే నిజమైన నివాళు లన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భీమ్ రావ్ యువజన సంఘం కమిటీ సభ్యుల అందరికీ దాసరి నాగరాజు కనగానపల్లి అభినందనలు తెలియజేశారు.

# మహాన్యూస్ పై దాడి హేయమైన చర్య

## హైద్రాబాద్ మహా న్యూస్ చానల్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### జర్నలిజం పెరుగుతున్న దాడులు ఖండించిన యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఫ్)




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)** వాస్తవాలను ప్రసారం/ప్రచురణ చేస్తున్న జర్నలిజంపై ప్రస్తుతం దాడులు, హత్యలు,అక్రమకేసులు వంటి వాటితో భయభ్రాంతులకు గురిచేయడం సరైంది కాదని,ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మహాన్యూస్ కార్యాలయంపై బిఆర్ ఎస్ పార్టీ గుండాలు చేసిన దాడిని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం తీవ్రంగా ఖండిస్తున్నట్లు, దాడికి పాల్పడిన గుండాలను తక్షణమే అరెస్ట్ చేసి,కఠినంగా శిక్షించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక నాయకులు విజయ్ కుమార్ గిలిగింత పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం మహాన్యూస్ పై దాడికి వ్యతిరేకంగా కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు విజయ్ కుమార్,మెట్రో మధు,చంద్రమోహన్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ ల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లతో కలిసి నిరసన కార్యక్రమం ఏర్పాటుచేశారు.కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ,వ్యవస్థాపక నాయకులు వి.విజయ్ కుమార్ వ్యవస్థాపక నాయకులు గిలిగిత్త విజయ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్ట్ లు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలను నిష్పక్షపాతంగా పాలిస్తున్నాయా లేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయా అనే అంశాలపై జర్నలిజం సుదీర్ఘ విచారణ జరుపుతోందని చెప్పారు.విచారణలో భాగంగా వాస్తవాలను ప్రజలకు తెలియచేసి వారిని చైతన్యం చేసే బాధ్యతగా పని చేస్తుందన్నారు.ఇది సహించలేని రాజకీయ పార్టీలు సహించలేక మీడియా సంస్థలు,జర్నలిస్ట్ లపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు.అదేవిదంగా అధికారం అడ్డు పెట్టుకుని బిఆర్ ఎస్ పార్టీ చేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పట్ల మహా న్యూస్ ప్రసారంను జీర్ణించుకోలేక బిఆర్ ఎస్ పార్టీ తన అనుచరులు,గుండాలతో మహా న్యూస్ కార్యాలయంపై రాడ్లు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.అ వాస్తవాలను ప్రసారం చేస్తే ప్రజాస్వామ్య బద్దంగా అడ్డుకోవాలి కాని ఇలాంటి దాడులకు పాల్పడం,వీధి రౌడీల్లా వ్యవహరించడం దుర్మార్గం అని ఖండించారు.ఇది ప్రజాస్వామ్య దేశానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. గతంలో కూడా జర్నలిజంపై ఉక్కుపాదం మోపిన రాజకీయాలు నేడు కాలగర్భంలో కలిసిపోయాయని,అదే పరిస్థితి బిఆర్ ఎస్ పార్టీకి ఏర్పడుతుందని హితవు పలికారు.ఇలాంటి ఘటనలను ప్రజాస్వామ్య వాదులు,మేధావులు, ప్రజాసంఘాలు,ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు.భవిష్యత్ లో మీడియాపై ఇలాంటి ఘటనలు పునఃరావృతం కాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి మహా న్యూస్ కార్యాలయంపై దాడిని సుమోటోగా తీసుకుని దాడికి కారకులను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని,లేనిపక్షంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జర్నలిస్ట్ లను కలుపుకుని ఉద్యమం చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కార్యదర్శి మునిస్వామి,సీనియర్ జర్నలిస్ట్ శ్రీనాధ్ రెడ్డి,ప్రింట్ / ఎలక్ట్రానిక్ కర్నూలు జిల్లా నాయకులు అవినాష్,కిషోర్,పరమేష్, అసిఫ్,రాజశేఖర్,వై.వి.రెడ్డి, కుమార్,పి.జి.వెంకటేష్, లక్ష్మి నారాయణ, శేఖర్, మధు, నరసింహ, రఫీ,రాము, విద్యార్థి సంఘాలు ఎస్ ఎఫ్ ఐ నాయకులు అమర్,పిడిఎస్ యు నాయకులు రమణ,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఆగస్టు 3 న బహుజనుల ప్రజా ప్రతినిధుల

# ఆత్మీయ సన్మాన కార్యక్రమం

### డా. పోతుల నాగరాజు, వ్యవస్థాపకులు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి



**అనంతపురం జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )** జిల్లా కేంద్రంలో ఆగష్టు 3 న జరిగే బహుజన ప్రజా ప్రతినిధుల అత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులుడా. పోతుల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ కేంద్రంలో మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పిస్తూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో సమాన వాటా కోసం బహుజనులు ఉద్యమం చేయాలని, పిలుపు నిస్తూ, 56 శాతం ఉన్న ,చట్ట సభ లలో రిజర్వేషన్ కల్పించాలని, విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో కూడా 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు,బహుజన ప్రజాపతినిధులు మద్దతుగా విలవాలని, అభ్యర్థిస్తూ, దళిత, గిరిజన రిజర్వేషన్ వారి ధామాషా ప్రకారం పెంచాలని, అత్యున్నత న్యాయస్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యున్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను రద్దు చేయడం. జరిగింది వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేటికరణను ఆపాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేయుచున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, డిమాండ్ చేస్తూ, 2027లో జరిగే జనాభా లెక్కలలో కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకోన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ డిమాండ్ కు మద్దతుగా నిలిచిన ఉద్యమ నాయకులను, బహుజన ప్రజాప్రతినిధులను, రాజకీయ పార్టీల అధ్యక్షులను అభినందించాలని నిర్ణయం తీసుకొన్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ హరి వర్మ, శ్రీనివాసులు, మావటి శ్రీరాములు, తిరుపతి నాయుడు,ఆర్పిఎస్ జాతీయ నాయకులు శివరాం యాదవ్, రైల్వే ఓబీసీ ఉద్యోగుల నాయకులు సత్యనారాయణ, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు

### జులై 2 నుంచి ఇంటింటికి వెళ్లి తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు చెబుతాం

### టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం అర్బన్ జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )** ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళగిరి రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశం, సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. జూలై 2 నుంచి చేపట్టబోతున్న ఇంటింటికి ప్రచార కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశం అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. ఖచ్చితంగా తాము చేసిన అభివృద్ధి గురించి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఇప్పటికే వైసీపీ నాయకులు అన్ని విధాలుగా దుష్ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏడాది కాలంలో సుపరిపాలన అందించామన్న సంతృప్తి మాతోపాటు రాష్ట్ర ప్రజల్లో కూడా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉండకూడదన్న ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు రీకాలింగ్ మేనిఫెస్టో వంటి కార్యక్రమాలకు తెర లేపారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నారని ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. రాష్ట్ర బడ్జెట్ లోటులో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. జూలై 2 నుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. అలాగే రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా 19వ గణాంక దినోత్సవ వేడుకలు



**అనంతపురం అర్బన్ జూన్ 29 (రిపబ్లిక్ న్యూస్ )** నగరంలోని సిపిఓ కార్యాలయంలో 19వ గణాంక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత గణాంకాల పితామహుడు, 1వ ప్రణాళికా సంఘం సభ్యుడు, భారత గణాంక సంస్థ వ్యవస్థాపకుడు పిసి.మహల్బంద్ర నోబిస్ జయంతి సందర్భంగా గణాంక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి సిపిఓ అశోక్ కుమార్, ఎస్ఓ మనోహర్, డిప్యూటీ ఎస్ఓలు సేనా నాయక్, పోతిరెడ్డి లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ భారత గణాంక సంస్థ వ్యవస్థాపకుడు పిసి.మహల్బంద్ర నోబిస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారికి సారె సమర్పించిన ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 29 (రిపబ్లిక్ న్యూస్)** వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామం లో సుగుణానంద గాయత్రి ఆధ్వర్యంలో అగస్త్య పీఠం వద్ద ఆషాడ మాసం సందర్భంగా వారాహి అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని వట్ పల్లి మండల పరిధిలోని మేడికుందె గ్రామ చౌరస్తా దగ్గర భూత్కూర్ గ్రామ ఆప్తులు జానయ్య గారి నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ,ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్,సాయిలు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పథకాలు

### కుప్పం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపి



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 29**
చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల గోపి మాట్లాడుతూ,లి కుప్పం నియోజకవర్గని వెలుగులో తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, 2006 లో రాజశేఖర్ రెడ్డి ఫీ రెబురిస్మెంట్ తీసుకొనివచ్చినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం లో 40 సంవత్సరాలుగా మూడు ప్రైవేట్ విద్యాసంస్థలు మాత్రం ఏర్పాటు చేశారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కుప్పంలో విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులో తెచిన ఘనత కాంగ్రెస్ దే అని తెలిపారు.రైతులు కోసం హంద్రీ ప్రాజెక్ట్ కుప్పంలో ఎప్పటికీ పూర్తయితుందో అని స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుప్పాని అభివృద్ధి చేశానని ప్రతి సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు మాటల్లో మాత్రమే వినపడుతున్నాయని, నిజంగా కుప్పంలో అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. కుప్పంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించకపోకపోయినా, ప్రభుత్వానిపై ప్రజల్లో వ్యతిరేకతలో వినిపిస్తున్నాయని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం కుపాన్ని అభివృద్ధి చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు విద్యాసంస్థలు ఏర్పాటు చేసి కుప్పని విద్యా హబ్ గా చేయటానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఇంచార్జి నిజామ్,కుప్పం మండల ఇంచార్ పి మునీస్వామి, శాంతిపురం మండలం ఇంచార్జి నాంజప్ప, గుడుపల్లి మండలం ఇంచార్జి కృష్ణప్ప,రామకుప్పం మండల ఇంచార్జీ సుబ్రమణ,కుప్పం మైనారిటీ ఇంచార్జి ఇర్ఫాన్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు రాజు దేవాలయం బైరెడ్డి పల్లి నందు స్వస్థత ప్రార్థన కూటాలు

### ప్రత్యేక అతిథిగా గ్రేస్ కమ్యూనిటీ గ్లోబల్ బ్రదర్ సాజిత్ జోసెఫ్




**బైరెడ్డి పల్లి మండల ప్రతినిధి. 29 జూన్,రిపబ్లిక్ న్యూస్!**బైరెడ్డి పల్లి నందు గల క్రీస్తు రాజు దేవాలయంలో పలమనేరు డీన్ రెవ. ఫాదర్ సుసై రాజు మరియు రెవ.ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జరిగాయి,పలమనేరు,కుప్పం, వీకోట పుంగనూరువిచారణ ప్రజలు, గురువులు, మత వాసులు,సిస్టర్లు,క్రైస్తవ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, బ్రదర్ సాజిత్ జోసెఫ్ వ్యాధిగ్రస్తుల కొరకు,దేశంలోని యువతి యువకులు కొరకు,పిల్లల కొరకు మరియు కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి వారిని స్వతత పరిచారు ఈ కార్యక్రమంలో ఫాదర్ జయరాజ్,ఫాదర్ బాల ప్రభాకర్ మరియు క్రీస్తు రాజు దేవాలయం యూత్ మధు, సురేంద్ర, సుమలత, రోషన్,గ్లోరియా, జీవన్, పలమనేరు యూత్ అరవింద్ ప్రభు రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం మల్లన్న దేవుడికి పూజలు చేసిన మసాన్ పల్లి గ్రామస్థులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
నారాయణ ఖేడ్ నియోజకవర్గం
కల్హేర్ మండలం మసాన్ పల్లి గ్రామస్థులు వర్షం కోసం మల్లన్న దేవుడికి ఆదివారం పూజలు చేశారు. దేవునిపల్లి శివారులోని కుచ్చపై మల్లన్న దేవుడి సన్నిధిలో భజనలు చేశారు. వర్షాలు పడి, పంటలు బాగా పండాలని దేవుడిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ ఛైర్మన్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్లు, కిష్టా గౌడ్, గోపాల్, మోహన్ రెడ్డి , నారాయణరావు,సాయి గొండ, పాల్గొన్నారు.

# కబ్జా చేసిన దళితముస్లిం స్మశాన వాటిక భూమిని పరిరక్షించండి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు



**యాలాల జూన్ 29 (రిపబ్లిక్ న్యూస్)**దళితుల మైనార్టీల భూమిని తప్పుడు సర్వే నిర్వహించి భూమిని ఆక్రమించిన పెద్దందారుల పై చట్టపరమైన చర్య తీసుకొవాలనీ.తిరిగి భూమి దళిత ముస్లిం కు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఆర్. వెంకట్రాములు డిమాండ్ చేశారు ఆదివారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం రాస్నామ్ గ్రామంలో దళితుల స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. రాస్న%శీ% గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 129 దళితుల స్మశాన వాటిక లొ రోడ్డు ను జెసిబి తో తొలగించి , పేదల భూములు ఆక్రమించుకొని దళితులకు ముస్లింలకు మధ్య గొడవ సృష్టించే విధంగా స్థానిక పెత్తందారుడుకొందరు తమకు అనుకూలమైన సర్వేయర్ పిలిపించుకొని తన యొక్క భూమి సర్వే చేయించుకుని చుట్టుపక్కల ఉన్న దళితుల,ముస్లింల భూములను అక్రమంగా దౌర్జన్యంగా కబ్జా చేశారనిఆరోపించారు. కబ్జామూలంగా భూముల విషయంలో దళిత ముస్లింలకు మధ్య గొడవ జరిగిందనీ దళితుల స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు కూడా ప్రభుత్వం గత మూడేళ్ల క్రితం సిసి రోడ్డు వేసింది.ఇట్టి సిసి రోడ్డునుకూడా ధ్వంసం చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్రమైన సర్వే నిర్వహించి దళితుల,ముస్లింల భూములను కాపాడవలసిన బాధ్యత, రెవెన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వెంటనే జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించి అక్రమంగా కూల్చివేసిన సిసి రోడ్డును మళ్లీ వేసి దళితుల మైనారిటీల భూములను వారికి అప్ప చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘంఅధ్యక్షులు బుగ్గప్ప, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, రాస్న%శీ% గ్రామస్తులు కుమ్మరి పల్లి లక్ష్మప్ప,గంజాయి ఆశప్ప, తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో దారుణం

### ఆస్తి కోసం తమ్ముడి స్నేహితుని చంపిన అన్న




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం ఖాజపూర్ లోభూమికోసం అన్నదమ్ముల మధ్య గొడవ.. వ్యక్తి మృతి భూమికోసం అన్నదమ్ములు గొడవపడిన సంఘటన సిర్గాపూర్ మండలం ఖాజపూర్ లో ఆదివారం చోటుచేసుకుంది. హనుమాన్లు వర్గీయులు తమ్ముడు రమేష్ అతని స్నేహితుడు జైపాల్ పై గొడ్డలితో దాడి చేశారు. జైపాల్ (35) అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన రమేష్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

### : జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో జహీరాబాద్ ఎంపీ మాట్లాడుతూ
ఎంపీ నిధుల ద్వారా ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ అన్నారు. శనివారం ఖేడ్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో %HDS% సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి పరిసరాల్లో రవాణా సౌకర్యం, %CRS% నిధుల ద్వారా %CC% రోడ్డు నిర్మాణం, గైనకాలజీ డాక్టర్ నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సూపరింటెండెంట్ రమేశ్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ డాక్టర్లు సమ్మె విరమణ

రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖ కాంట్రాక్టర్ జావీద్ అలీ మాతృమూర్తి మృతి

### కుటుంబ సభ్యులకు పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
జహీరాబాద్ నియోజకవర్గం ఆప్తుడు మిత్రుడు కాంట్రాక్టర్ జావీద్ అలీ గారి తల్లి అనారోగ్యం తో చికిత్స పొందుతు మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి స్వగృహం లో వారికీ మరియు కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం గా ఉండాలని తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,వారితోపాటు మాజీ ఎంపీటీసీ ముంతాజ్. బీ రాజు. వాజీద్. అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రింగు రోడ్డు పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,అశోక్ రెడ్డి పి ఏ సి ఎస్ ఛైర్మెన్, జానీ పటేల్, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయి చందన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిని వాళులర్పించిన కంగ్టి మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
కంగ్టి మండలం ముర్కుంజాల్ గ్రామంలో ఆదివారం రాత్రి తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయి చందన వర్ధంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యువ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ చరిత్రలో ఆయన పాడిన పాటలు చిరస్థాయిగా నిలుస్తాయని మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ తెలిపారు.

## సోమవారం ప్రజావాణిని సద్వినియోగంచేసుకోవాలి

### :సంగారెడ్డి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30రిపబ్లిక్ న్యూస్
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోసంగారెడ్డి కలెక్టరేట్లో ఈనెల 30న ప్రజావాణి కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ. ఉ. 10:30 నుంచి మ.1:30 వరకు ప్రజావాణి జరుగుతుందన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

రిపబ్లిక్



# ప్రజల తాగునీటి సమస్య తీర్చడంపై

# మంత్రి పయ్యావుల ప్రత్యేక దృష్టి





**అతి త్వరలో తీరనున్న ప్రజల తాగునీటి కష్టాలు**

**జల్ జీవన్ మిషన్ కింద రూ. 21 కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**-రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్**





**అనంతపురం, ఉరవకొండ జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )**

ఎన్నో ఏళ్లుగా ఉరవకొండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య తీర్చడంపై రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో అతి త్వరలో ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయన్నారు. నియోజకవర్గ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యపై పూర్తి స్పష్టత ఉన్న మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్.డబ్ల్యు.ఎస్, ఇతర శాఖల అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రజల తాగునీటి సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, తాగునీటి సమస్య తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ పథకం కింద 21 కోట్ల రూపాయలను మంత్రి మంజూరు చేయించారు. ఆ నిధులతో పీఏబీఆర్ డ్యాం నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీరు తీసుకువచ్చేందుకు వీలుగా ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టారు. ఇప్పటికే ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి చేపట్టిన పైప్ లైన్ పనులు పూర్తి చేయడం జరిగింది. అలాగే ఉరవకొండ మండలం బూదిగవి, వెలిగొండ గ్రామాల వద్ద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, వాటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మిగిలిన చోట్ల సోమవారం నుంచి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం మొదలు పెట్టనున్నారు. వీటితోపాటు ఆయా పక్కన ఉన్న గ్రామాల్లో పలు స్ట్రక్చర్ లు, ఇతర పైప్ లైన్ పనులు కూడా పూర్తికావస్తున్నాయి. త్వరలోనే వాటి పనులు కూడా పూర్తి చేయనున్నారు. పట్టణంలో కూడా ఇప్పటికే 400 కెహెచ్ కెపాసిటీ గల ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. అతి త్వరలో పట్టణానికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నారు.

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నా కూడా నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంపై అనునిత్యం మానిటర్ చేస్తున్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్, పబ్లిక్ హెల్త్, ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ తాగునీటి పథకం పైపులైన్ పనులు శరవేగంగా జరిగేలా ఆదేశాలు ఇస్తూ పనులు పూర్తయ్యేలా మంత్రి దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు కూడా మంత్రి ఆదేశానుసారం జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేస్తున్నారు. దీంతో ఉరవకొండ పట్టణ ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది.

## నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులను కలసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**









**అనంతపురం రాప్తాడు, జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )**

రాప్తాడు, ధర్మవరం నియోజకర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంగళగిరి రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో వారు పాల్గొన్నారు. మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ పలువురు మంత్రులను ప్రత్యేకంగా కలిసి తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. నసనకోట ఎంజేపి గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కి సంబంధించిన అంశంపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించారు. ఇప్పటికే ప్రభుత్వం జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కు అమోదం తెలిపిందని, అయితే ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ విభాగంలో ఫైల్ పెండింగ్ లో ఉందన్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి క్లియర్ చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. హంద్రీనీవా లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విషయంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సునీత, శ్రీరామ్ కలిశారు. ప్రస్తుతం లైనింగ్ పనులు చేస్తున్న సందర్భంగా చెరువులకు నీరు విడుదల చేసేలా తూములు ఏర్పాటు చేస్తున్నారని,కానీ ఇక్కడ ఒక్క అడుగు డయా పైపులు మాత్రమే వేస్తున్నారన్నారు. కానీ దీని వలన నీరు తక్కువగా వచ్చే అవకాశం ఉందని అందుకే ఒకటిన్నర అడుగు లేదా రెండు అడుగుల డయా పైపులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రామానాయుడు హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్.అండ్.బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి అనంతపురం-తగరకుంట రోడ్డుకు సంబంధించిన పనుల గురించి చర్చించారు. ఈ మార్గంలో 25.8కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం 65.10 కోట్ల రూపాయలు మంజూరు కాగా వైసీపీ ప్రభుత్వంలో కొంతవరకు మాత్రమే పనులుచేసి పూర్తి చేయకుండా నిలిపివేశారన్నారు. ఈ రోడ్డు సరిగా లేక ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. దీనిపై మంత్రి జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే అధికారులతో చర్చించి పనులు పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో పలు పనులకు సంబంధించి కూడా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మంత్రులకు పలు విజ్ఞప్తులు చేశారు.

## స్థానిక సంస్థల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

**హర్యానాలో జరిగే సదస్సుకు వైయస్సార్సీపి మేయర్లు, చైర్మన్లు లేకుండా కుట్ర**

**నగర మేయర్ మహమ్మద్ వసీం**




**అనంతపురం కార్పొరేషన్ జూన్ 29, ( రిపబ్లిక్ న్యూస్ )**

కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తుందని మేయర్ మహమ్మద్ వసీమ్ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జులై 3, 4 తేదీల్లో హర్యానాలోని గురు గ్రామ్ లో " రాజ్యాంగ ప్రజాస్వామ్యం , జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర " అనే అంశం మీద రెండు రోజులపాటు జాతీయ సదస్సు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలోని మేయర్లు,చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్లు కు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయిస్తేచంద్రబాబు సర్కార్ మాత్రం వైయస్సార్సీపీ మేయర్లు, డిప్యూటీ మేయర్లు,డిప్యూటీ చైర్మన్లు కు అవకాశం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వంకు చెందిన వారికి మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు.వైఎస్సార్ సీపీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లను పక్కనపెట్టడంపై అనంతపురం మేయర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఏకపక్షంగా ఉంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని ప్రశ్నించారు.నలభై ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు కు ప్రతిపక్ష పార్టీ లకు చెందిన ప్రజాప్రతినిధులను గౌరవించటం తెలియలేదా? అని మేయర్ నిలదీశారు.కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది అనడానికి ఇంతకంటే ఇంకా ఏమి నిదర్శనం కావాలన్నారు. రాజ్యాంగపరంగా మాకు కల్పించినమా హక్కులను కాలరాస్తోంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజయవాడ, అనంతపురం, కడప, తిరుపతి మేయర్లకు ఆహ్వానం అందక పోవడం దురదృష్టకరమన్నారు.చంద్రబాబు ఏకపక్ష విధానాలపై కేంద్రం స్పందించాలి అని ఆయన డిమాండ్ చేశారు.వైఎస్సార్ సీపీ కి చెందిన మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది అని ఓసారి కూటమి ప్రభుత్వం పరిశీలించుకోవాలన్నారు. గతంలోనే తాను రష్యా, ఇరాన్లలో జరిగిన సెమినార్లకు వెళ్లొచ్చానన్నారు. అదేవిధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి బ్రెజిల్ సదస్సు కు కూడా నాకు ఆహ్వానం వచ్చిందన్నారు . రాజకీయ ముఖ్యం కాదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నగరాలు, పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి కక్ష సాధింపు చర్యలు, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అన్నింటిని ప్రజలందరూ చూస్తున్నారని ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## చంద్రబాబు సమర్థత కారణంగానే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోంది : పయ్యావుల

**జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )**



2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని నిలబెట్టుకుని, కొన్ని దశాబ్దాల పాటు పార్టీని అధికారంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తమ ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.గత వైసీపీ పాలకులు ప్రజాసేవను విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు వంటి సమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం వల్లే ఆరు నెలల్లోనే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోందన్నారు. గత ప్రభుత్వం దాదాపు రూ. 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి, 95కు పైగా కేంద్ర పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేంద్ర నిధులను దారి మళ్లించగా, తాము అధికారంలోకి వచ్చాక రూ. 14,479 కోట్లు చెల్లించి 75 పథకాలను పునఃప్రారంభించామని వివరించారు. ఉద్యోగుల బకాయిలు రూ. 10,925 కోట్లు, వర్క్ బిల్లులు రూ. 14,810 కోట్లు చెల్లించామని తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో ధాన్యం రైతులకు డబ్బులు ఎగ్గొడితే, తాము 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి హామీలను నిలబెట్టుకున్నామని గుర్తుచేశారు.

# ఇదే 'నా' కౌన్సెలింగ్..?

## వైద్య ఆరోగ్యశాఖలో ' చిత్రం ' చూపిస్తున్న డి.ఎమ్.హెచ్.ఓ

**కౌన్సెలింగ్ అంటూ ఊరించి చివరకు జూమ్ కౌన్సెలింగ్ అంటూ ప్రకటన**

**అనంతపురం డీ.ఎం.హెచ్.ఓ ప్రకటనపై భగ్గుమంటున్న సచివాలయ ఏ.ఎన్.ఎం - 3 లు**

**జూమ్ కౌన్సెలింగ్ ను బహిష్కరించే యోచనలో ఆరోగ్య కార్యకర్తలు**

**కలెక్టర్ జోక్యం చేసుకొని నేరుగా కౌన్సెలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**అనంతపురం జూన్ 29 ( రిపబ్లిక్ న్యూస్ )**

గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రభుత్వ ప్రతిష్టను ఇప్పటికే దిగజార్చింది. సోమవారం నుంచి నిర్వహించాల్సిన సచివాలయ ఆరోగ్య కార్యకర్తలుబి3 బదిలీల కౌన్సెలింగ్ నేపథ్యంలో ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అనంతపురం వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఈబీ దేవి విడుదల చేసిన జూమ్ కౌన్సెలింగ్ ప్రకటనపై సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు - 3 భగ్గుమంటున్నారు. నేరుగా కౌన్సెలింగ్ నిర్వహించకుండా జూమ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ఆరోగ్య కార్యకర్తలు ఆయా పీ.హెచ్.సీ వైద్యుల సమక్షంలో జూమ్ కౌన్సెలింగ్ కు హాజరు కావాలని ప్రకటించడాన్ని తప్పుబడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు నేరుగా కౌన్సెలింగ్ ద్వారా మాత్రమే బదిలీలు చేపట్టాలని ఆదేశించగా అన్ని శాఖలు అలాగే చేస్తే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం జూమ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని మండిపడుతున్నారు. తమకు అనుకూలమైన వారి కోసమే జూమ్ కౌన్సెలింగ్ కు మొగ్గు చూపినట్లు ఆరోపించారు. జూమ్ కౌన్సెలింగ్ ను తాము వ్యతిరేకిస్తున్నామని, నేరుగా కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అనంతపురం కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ చొరవ తీసుకొని జూమ్ కౌన్సెలింగ్ ను రద్దు చేసి, నేరుగా కౌన్సెలింగ్ చేపట్టేలా ఆదేశించాలని సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు కోరారు.

# జన జాతరను తలపించేలా

## తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆత్మీయుల ఆధ్వర్యంలో

## తాతిరెడ్డి తులసి రెడ్డి జన్మదిన వేడుకలు..









**నంద్యాల.. జూన్..29 (రిపబ్లిక్ న్యూస్)**

2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూటమి ప్రభుత్వం గెలుపునకు తన వంతు పాత్ర పోషిస్తూ తనకు ఇచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ నూటికి నూరు శాతం తన కృషిలో న్యాయం చేసి దానిని పూర్తి స్థాయిలో బలపరిచేందుకు కూటమి (ఎన్ డి ఏ)కు సంబంధించిన అభ్యర్థుల గెలుపులలో అవిశ్రాంత కృషిచేసి అన్ని వర్గాల నాయకులను ఏకతాటిపైకి తెచ్చి స్థానిక అభ్యర్థి గెలుపుకై అలుపెరుగని యోధుడుగా పార్టీకి సేవ చేసి అందులో విజయం సాధించారు తాతి రెడ్డి తులసి రెడ్డి.

గతంలో రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రాజకీయంగా నా అనుకున్న వాళ్లు చేయి వదిలేసిన ఎప్పుడు కూడా తన ధైర్యం సడలలేదు వంటి చేత్తో పోరాడే రాజకీయ యుద్ధ వీరుడు తాతి రెడ్డి తులసి రెడ్డి.ప్రత్యర్థుల రాజకీయ ఎత్తులకు ఎప్పటికప్పుడు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థులకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపేలా చేసి,వారి ఆలోచనలకు ఎప్పటికప్పుడు చెక్ పెడుతూ ముందుకు సాగిన రాజకీయ ఉద్దండుడు.

తను నమ్మిన సిద్ధాంతాలలో రాజకీయంగా ఎదుటివారి కష్ట కాలంలో సహాయకుడిగా తన వంతు సహాయంగా పూర్తిస్థాయిలో బాధితులకు అండగా నిలుస్తూ కార్యకర్తలు, నాయకుల గుండెలలో చిరస్థాయి స్థానాన్ని సంపాదించారు తాతి రెడ్డి తులసి రెడ్డి. కేవలం రాజకీయంగానే కాదు భక్తి మార్గమలో కూడా తనకు తానే సాటి అనేలా తన వ్యక్తిత్వం బయటపడుతుంది మనిషికి ధైర్యంతోపాటు ఆత్మస్థైర్యం కష్ట సమయాలలో ఆపత్కర సమయంలో మనిషి కృంగిపోకుండా ఉంచుతుంది. అందులో ప్రధానంగా దైవభక్తి మొదట నిలుస్తుంది మనిషిని మనిషిగా గుర్తించి సేవ భావం కలిగేలా ముందుకు నడిపిస్తుంది అందులో కూడా తన స్వభావం ఉట్టిపడేలా కనిపిస్తుంది తాటిరెడ్డి తులసి రెడ్డి వ్యక్తిత్వంలో..తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాది కాశిరెడ్డి తులసి రెడ్డి జన్మదిన సందర్భంగా ఈరోజు వారి కార్యాలయంలో కార్యకర్త పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు వారి అభిమానులు ఈ కార్యక్రమంలో కొలహలంగా పాల్గొని తాతి రెడ్డి తులసీ రెడ్డిని ఘనంగా గజమాలలు,పూలమాలలతో సత్కరించి శాలువాలను బొకేలను అందించి వారికి జన్మదిన వేడుకలను తెలియజేశారు.అదే విధంగా భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులు బాణాసంచాలు పేల్చి భారీ ఎత్తున కేకులు కట్ చేయించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.దాదాపు 56 కేజీలకు పైగా కేకును కట్ చేసి ఒకరినొకరు సంతోషంగా ఆనందాల నడుమ తాతిరెడ్డి తులసి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాది పార్టీ రెడ్డి తులసి రెడ్డి తనమీద ఇంతటి అభిమానాన్ని ప్రేమను ఆదరణను చూపించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ అభిమానులు తన ఆత్మీయులు కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు







ఎప్పుడు కూడా తన వంతు సహాయంగా తమ వారికి అండగా ఉంటానని ఎల్లప్పుడూ కూడా వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని చూసి రెడ్డి తెలియజేశారు.రానున్న రోజుల్లో కూడా తనపై ఇలాంటి ప్రేమను ఆదరణను అభిమానాన్ని ఉండాలని వారు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారికి అభినందనలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాల కూరగాయల మార్కెట్లో

## ఘనంగా తాతిరెడ్డి తులసి రెడ్డి జన్మదిన వేడుకలు

### నంద్యాల కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ షేక్ అర్షద్ హుస్సేన్..







**నంద్యాల.. జూన్..29 (రిపబ్లిక్ న్యూస్)**తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్లో మార్కెట్ ప్రెసిడెంట్ షేక్ హర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలో తాతిరెడ్డి తులసి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్లో పనిచేసే వ్యాపారులకు, మహిళలకు, పండుగ దినం గా భావించి చక్కెర ప్యాకెట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ షేక్ హర్షద్ అస్సేన్ మాట్లాడుతూ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని వారు అందరికీ సహాయ సహకారాలు అందించే నాయకుడిగా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముందు సార్వత్రిక ఎన్నికలలో ఎంతో శ్రమించి స్థానికగా ఉండే అభ్యర్థిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించారని అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీలో మంచి స్థానాన్ని పొంది పార్టీకి, ప్రజలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు తాతి రెడ్డి తులసి రెడ్డి పై ఉండాలని భగవంతుడు ఎల్లప్పుడు వారికి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఎంతో మంచి ఉన్నత పదవులు అధిరోహించాలా దీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అర్షద్ హుస్సేన్,%ూ%. రాజేష్,అయ్యూబ్,ఆరీఫ్, జాకీర్ హుస్సేన్,మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

# సంఘాలు సమాజ అభ్యున్నతికి ఎంతో దోహదపడతాయి

- ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
- మాజీ మంత్రి టీజీని కలిసిన ఏపీ ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం
- తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానన్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్

-





**మహానంది, జూన్ 29, (రిపబ్లిక్ న్యూస్)**

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అలాగే న్యాయ వ్యవస్థలో మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్, ఏపీ హైకోర్టు న్యాయవాది గంగిశెట్టి రాజేశ్వరరావు, న్యాయవాదులు ఈశ్వర్ బాబు, విట్టల్ శెట్టి, ఏపీ ఆర్యవైశ్య నాయకులు శేషగిరి శెట్టి, మురళి, బద్రి శెట్టి రవికుమార్, తదితరులు ఆదివారం టీజీ వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గంగిశెట్టి రాజేశ్వరరావు, న్యాయవాదులు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను ఆయనకు వివరించారు. రాష్ట్రంలో 27 లక్షల మందికి పైగా ఆర్యవైశ్యులు నివసిస్తున్న నేపథ్యంలో దేవదాయ శాఖ ట్రస్ట్ బోర్డుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వారు టీజీ వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతోపాటు రాజకీయ, ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమయ్యే సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని స్వీకరించిన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. భారతీయ జనతా పార్టీ సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇలాంటి వృత్తిపరమైన సంఘాలు సమాజ అభ్యున్నతికి ఎంతో దోహదపడతాయన్నారు. ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం సామాజిక న్యాయం, సామాజిక భాగస్వామ్యం దిశగా ఒక మంచి ముందడుగు అన్నారు. ఈ సంఘం ద్వారా రాష్ట్ర ఆర్యవైశ్య న్యాయవాదులకు ఒక సంస్థాగత వేదిక ఏర్పడి, న్యాయ రంగంలో సామాజిక సమానత్వానికి దోహదపడే అవకాశాలు ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# మొహరం ఉత్సవాలుతప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి




**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)**

ఓర్వకల్లు మండలం పరిధిలోని మొహరం ఉత్సవాలు జరుపుకుంటున్న గ్రామాలలో పేర్లు ఉత్సవాల కమిటీ పెద్దలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ ఆదివారం మాట్లాడుతూ మొహరం ఉత్సవాలు ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మోహరం ఉత్సవాలను జరుపుకోవడానికి ప్రజలంతా కులమతాలకు అతీతంగా ప్రశాంతంగా వాతావరణంలో పండుగను జరుపుకోవాలని మొహరం పండుగ నిర్వహించు కునే సమయంలో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాలు పడితే చట్టాన్ని ఎవరైనా వ్యతిరేకిస్తే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది ఎస్సై సునీల్ కుమార్ ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని వారు సూచించారు

# ఎస్పీ ఆదేశాల మేరకు

## కార్డెన్ సర్చ్ లో నాటుసారా ఆరు బైక్లు సీజ్



**అవుకు జూన్ 29 (రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవుకు ఎస్సై బనగానపల్లె సీఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో అవుకు మండలంలోని కొండమన్నాయినిపల్లె గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామంలోని పలు అనుమానిత ఇండ్లలో సోదాలు నిర్వహించగా సోదాల్లో 50 లీటర్ల నాటు సారా సరైన పత్రాలు లేని ఆరు మోటార్ సైకిల్లను సీజ్ చేశామన్నారు ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నేర ప్రకృతికి స్వస్తి పలకాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కొండంనాయనీ పల్లె గ్రామస్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై రాజారెడ్డి అవుకు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# టీబీ డ్యాంలో 67.47 టీఎంసీలు

## జలకళతో తుంగభద్ర జలాశయం



కర్నూలు, **అమరావతి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్** జిల్లా పశ్చిమ ప్రాంతం కరువు పల్లెసీమలకు తుంగభద్ర దిగువ కాలువ(ఎల్లెల్సీ) జీవనాడి. ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగ నూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో ఖరీఫ్ లో 43,519 ఎకరాలు, రబీలో 1,07,615 ఎకరా లు కలిపి 1,51,134 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉంది. గత ఏడాది ఆగస్టులో 19వ నంబరు గేటు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఆ గేటు స్థానంలో నూతన గేటు ఏర్పాటు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అదే క్రమంలో మిగిలిన 32 గేట్లు కూడా అధ్వానంగా మారాయని, 45-50 శాతానికి పైగా తుప్పు పట్టాయని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. ఆ గేట్లను కూడా మార్చేసి కొత్త గేట్లు ఏర్పాటు కోసం రూ.60 కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. అదే క్రమంలో 2025-26 నీటి సంవత్సరంలో 80 టీఎంసీలకు మించి నిల్వ చేస్తే డ్యాం భద్రతమే ముప్పు తప్పదని నిపుణుల కమిటీ సూచన మేరకు 80 టీఎంసీలే నిల్వ చేయాని తుంగభద్ర బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త గేట్లు ఏర్పాటు కోసం డిసెంబరు ఆఖరు నాటికి డ్యాం 1616 అడుగుల (సిల్ లెవల్) దిగువకు నీరు తగ్గించాల్సి ఉంది. దీంతో ఈ నీటి సంవత్సరంలో 120 టీఎంసీలు మాత్రమే వినియోగించుకునే అవకాశం ఉందని ఈ నెల 11న జరిగిన టీబీపీ వాటర్ రివ్యూ కమిటీ వర్చువల్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆమేరకు కేడబ్ల్యూడీటీ-1 అవార్డు దమాషా ప్రకారం మూడు రాష్ట్రాలకు పంపిణీ చేశారు.

# ముగిసిన సచివాలయ ఉద్యోగుల కౌన్సెలింగ్



కర్నూలు, **జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**

ఉమ్మడి జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలకు సంబంధించి సచివాలయ ఉద్యోగుల కౌన్సెలింగ్ ఆదివారం ముగిసింది. ఎస్బీఐ కాలనీలో జరిగిన కౌన్సెలింగ్కు కర్నూలు నగరపాలక సంస్థతో పాటు నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు మున్సిపాలిటీలు, గూడూరు నగర పంచాయతీకి సంబంధించిన ప్లానింగ్ సెక్రటరీలు, అమ్యూనిటీస్ సెక్రటరీలు హాజరయ్యారు. ప్లానింగ్ సెక్రటరీలు ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు 157 మంది, రిక్వెస్ట్ చేసుకున్న వారు 22 మంది, అదే విధంగా అమ్యూనిటీస్ సెక్రటరీలు ఐదేళ్లు పూర్తి చేసుకున్నా వారు 170 మంది, రిక్వెస్ట్ చేసుకున్న వారు 20 మంది తమకు కావాల్సిన సచివాలయాల కోసం ఆప్షన్ ఇచ్చారు. కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, అడిషనల్ కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, డోన్ కమిషనర్ సుబ్బరాయుడు, గూడూరు కమిషనర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com